క్లుప్తంగా

14 మందికి జరిమానా

తిరుపతి లీగల్: మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడుపుతున్న 14 మందికి రూ.1.40 లక్షలు జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ బుధవారం తీర్పు చెప్పారు. మద్యం తాగి తిరుపతిలో వాహనాలను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి 14 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నగరంలో ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ ఎక్కువ జరుగుతోందని దీనికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ రమణకుమార్ మీడియాకు తెలిపారు.

జేఈవో గౌతమిని కలిసిన టీటీడీ ఉద్యోగులు

తిరుపతి(అలిపిరి): టీటీడీ జేఈవోగా బాధ్యతలు చేపట్టిన గౌతమిని బుధవారం టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్-టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చీర్ల కిరణ్, ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, సభ్యులు పెరుమాళ్, మురుగన్, మునీంద్ర, వెంకటేశ్వర బాబు, జల్లా శివ, తులసమ్మ, సారిక, ధరణి కుమార్, తేజేశ్వర్‌రెడ్డి, రవి కుమార్, యుగంధర్‌రెడ్డి, ఈశ్వర్ నాయక్, వినోద్, హరిహర ప్రసాద్, బాబు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శ్రీలంక వ్యవసాయ మంత్రి ఎ.మహేంద్ర

తిరుమల: తిరుమల శ్రీవారిని బుధవారం శ్రీలంక అగ్రికల్చర్ మంత్రి ఎ.మహేంద్ర, తెలంగాణ ఎమ్మెల్యే శంకర్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూప్రసాదాలతో సత్కరించారు.

బస్సుల కండిషన్‌కు ప్రాధాన్యం



మాట్లాడుతున్న టీపీటీవో చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: బస్సుల కండిషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని తమ చాంబర్‌లో బుధవారం గ్యారేజ్ ఇన్‌చార్జిలు, స్టోర్స్ సూపర్‌వైజర్లు, డిపో క్లర్క్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సర్వీస్ కండిషన్ సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సులు ఉండేలా మెకానిక్స్ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అవసరం అయిన మేరకు విడి భాగాలను అందించడానికి స్టోర్స్ సూపర్‌వైజర్లు సిద్ధంగా ఉండాలని చెప్పారు. మరోవైపు ఇంధనం పొదుపు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన వివరించారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించండి



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్‌ఓ అదితిసింగ్

తిరుపతి తుడా: సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ అన్నారు. నామినేషన్ల ప్రక్రియపై నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సాయంత్రం తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్వీకరణ రిటర్నింగ్ కార్యాలయం, అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనుమానాలు నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ కూడా ఉంటుందన్నారు. అదనపు కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ నారాయణరెడ్డి, డీటీ జీవన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఐటీ హబ్‌గా తిరుపతి

- విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులతో నాణ్యమైన విద్య
- ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా విద్యా వ్యవస్థ అభివృద్ధి
- వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి సిటీ: ఉపాధి కోసం స్థానిక యువత పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా తిరుపతిని ఐటీ హబ్‌గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం స్థానిక ఎమరాల్డ్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువుకుంటున్నవారు సమాజం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగేళ్ల ముందు తిరుపతి ఎలా ఉందో ప్రస్తుతం ఎలా అభివృద్ధి చెందిందో ప్రత్యక్షంగా మనకు కనబడుతోందన్నారు. భవిష్యత్‌లో తిరుపతిని మెట్రో నగరాల సరసన నిలబెడతానన్నారు. ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు 20 మాస్టర్ ప్లాన్ రోడ్లతోపాటు నగరంలోని ప్రధాన కూడళ్లను సుందరీకరించి తిరుపతి రూపురేఖలు మార్చామని తెలిపారు. మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. యువతకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యువత చదువులు పూర్తి కాగానే ఉపాధి, ఉద్యోగావకాశాల కోసం వచ్చే ఐదేళ్లలో ఐటీ కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాగే సీఎం జగనన్న విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు జగనన్న విద్యా కానుక, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇంగ్లిష్ మీడియంలో బోధన, అమ్మఒడి వంటి పథకాలతో పేద పిల్లలు కార్పొరేట్ విద్యను అభ్యసిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. నగరంలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెడుతూ, క్రైమ్ ఫ్రీ సిటీగా మార్చేందుకు అత్యాధునిక టెక్నాలజీతో 4 వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రానున్న ఎన్నికలలో యువత కులాలను చూడకుండా అభివృద్ధికి అండగా నిలబడాలని కోరారు. తను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మద్దతు నివ్వాలని ఈ సందర్భంగా ఆయన యువతను అభ్యర్థించారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

తిరుపతి సిటీ: భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బలమైన పునాదులు వేస్తూ ముందుకు సాగుతున్న తనకు అండగా నిలబడి అభివృద్ధికి పట్టం కట్టాలని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక బీవీకే విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో తిరుపతిని మెట్రో నగరాల సరసన నిలబెడతామన్నారు. ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు 20 మాస్టర్‌ప్లాన్ రోడ్లతోపాటు నగరంలోని ప్రధాన కూడళ్ల సుందరీకరణ చేసి తిరుపతి రూపురేఖలు మార్చామని తెలిపారు. మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐటీ కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నగరంలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టి దేశంలోనే నెంబర్ వన్ సిటీగా గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నిస్తానన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలబడాలని కోరారు. ఈ సమావేశంలో విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన యువత



సమావేశానికి హాజరైన విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు

జగన్‌బాబు పథకాలే జీవితానికి ఆసరా..



దివ్యాంగులైన పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

- అవయవ వైకల్యం ఉన్న పిల్లల తల్లి ఈశ్వరమ్మ
- ఆదుకుంటామని ఎమ్మెల్యే కరుణకరరెడ్డి భరోసా



దివ్యాంగులు తేజశ్విని, రాకేష్, లోకేష్

తిరుపతి మంగళం: 'జగనన్న అందించిన సంక్షేమ పథకాలే మా కుటుంబాన్ని ఆదుకున్నాయని, మాలాంటి వారికి తోడుగా నిలుస్తున్న జగన్‌బాబుకు రుణపడి ఉంటాం'అని తిరుపతి ఒకటో డివిజన్‌కు చెందిన ఈశ్వరమ్మ ఆనందం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష బుధవారం ఒకటో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఈశ్వరమ్మను ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరించారు. దివ్యాంగులైన ముగ్గురు పిల్లలతో ఈశ్వరమ్మ దండం పెట్టగానే ఎమ్మెల్యే చలించి పోయారు. ఒక్కొక్కరికి 10 నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్నప్పటికీ మూడు, నాలుగేళ్ల వయసు కలిగిన వారిగా పిల్లలు ముగ్గురు వైకల్యంతో ఉండడాన్ని చూసి ఆవేదనకు గురయ్యారు. వారిని హత్తుకుని తాను అండగా ఉంటానని ఈశ్వరమ్మకు భరోసా ఇచ్చారు. పింఛన్ అందుతోందా అని అడిగారు. ఈశ్వరమ్మ మాట్లాడుతూ జగనన్న పథకాలు, రూ.3వేల పింఛన్ తమ కుటుంబానికి ఎంతగానో తోడ్పడుతున్నాయని, ఇవి లేకుంటే జీవనం కష్టమైపోయి ఉండేదని, సీఎం రుణం తీర్చుకోలేనిదని పేర్కొంది. ముగ్గురిలో ఇద్దరు పిల్లలు మంచానికే పరిమితమయ్యారని, వారికి పింఛన్ మరింత ఎక్కువ వచ్చేలా చూడాలని కోరింది. జగనన్న మళ్లీ అధికారంలోకి వస్తారు, వెంటనే మీ కుటుంబాన్ని తప్పక ఆదుకుంటామని కరుణాకరరెడ్డి ఆమెకు ధైర్యానిచ్చారు.

వైఎస్ఆర్ సీపీలోకి చేరికల వెల్లువ



టీడీపీ నుంచి వైఎస్ఆర్ సీపీలో చేరిన పాకాల మండలం పెద్దరామాపురంవాసులతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి

- పాకాల మండలంలో టీడీపీకి భారీ షాక్
- ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో చేరిక
- వైఎస్ఆర్ సీపీ నీడకు పెద్దరామాపురం వాసులు



చంద్రగిరి నుంచి పార్టీలో చేరినవారితో మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీలో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైఎస్ఆర్ సీపీలోకి చేరికల వెల్లువ కొనసాగుతోంది. పాకాల మండలంలో టీడీపీకి కోలుకోలేని విధంగా భారీ షాక్ తగిలింది. పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీ యనమలవారిపల్లికి చెందిన 14 కుటుంబాలవారు వైఎస్ఆర్ సీపీ కండువాలు కప్పుకున్నారు. వీరిలో టీడీపీ మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అశోక్, జనసేన మండల వైస్ ప్రెసిడెంట్ నరేష్ తదితరులు ఉన్నారు. బుధవారం సాయంత్రం తుమ్మలగుంటలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో వారికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రగిరి నియోజకవర్గంలో నాలుగు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధిని నాలుగున్నర సంవత్సరాల కాలంలో చేసి చూపామన్నారు. అంతే కాకుండా సంక్షేమం ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేశామన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యమిచ్చామన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవా తత్పరతకు చంద్రగిరి ప్రజలు తప్పక వైఎస్ఆర్ సీపీకి ఘన విజయం చేకూరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన 14 కుటుంబాలు కూడా ప్రజా సంక్షేమం కోసం పరితపించే పార్టీ, నాయకుడి ఆధ్వర్యంలో పనిచేసేందుకు సంకల్పించామని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో ఉమ్మడి కూటమికి చెందిన టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు మునిరాజ, అనిల్, భాస్కర్, వెంకటముని, నవీన్, నరేష్, వంశీ, రఘునాథం, సిద్ధయ్య, బాలకృష్ణ, ముత్తయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మునీశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మునీర్, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, సర్పంచ్ బాబురెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ శివ, పంచాయతీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి నుంచి...

చంద్రగిరి మండలం కొత్తపేటకు చెందిన ఉగ్రారం శంకర్‌రెడ్డి, బాలారెడ్డితో పాటు పలువురు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. బుధవారం తుమ్మలగుంట నివాసం వద్ద ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బాధ్యతగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని విధాలా అండగా ఉంటామని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్ రవి, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సీపీలోనే కొనసాగుతాం..

'వైఎస్ఆర్ సీపీ అంటే ఎనలేని అభిమానం.. సీఎం జగన్‌మోహన్ రెడ్డి వీరాభిమానులం.. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోసం ఏమైనా చేస్తాం' అని తిరుపతి అర్బన్ మండలం రణధీర్‌పురం పంచాయతీకి చెందిన వార్డు మెంబర్ వర్లా బాషా, అమ్ములు, జ్యోతి, శేఖర్ అన్నారు. ఎటువంటి మాయ మాటలకు మోసపోమని స్పష్టం చేశారు. బుధవారం తుమ్మలగుంట నివాసం వద్ద ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కండువాలు ధరించి, జై జగన్, జై చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జై మోహిత్‌రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అఖండ మెజారిటీ తథ్యమని స్పష్టం చేశారు. తుంటి సుధాయాదవ్, ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, ఆదమ్, నాగరాజు, ఢిల్లీప్రసాద్, మురగయ్య, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తిరుపతి 30వ డివిజన్ నెహ్రూనగర్‌లో బుధవారం ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నెహ్రూనగర్‌లోని మసీదును సందర్శించారు. అల్లా ఆశీస్సులతో ముస్లింలంతా సుఖసంతోషాలతో జీవించాలని తెలిపారు. ముస్లిం మైనారిటీలకు జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. పవిత్రమైన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఆకట్టుకున్న భువన విజయం



భువన విజయం నాటక ప్రదర్శనలో ఓ సన్నివేశం

తిరుపతి కల్చరల్: ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, విశ్వశ్రీ సాహిత్య సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీకృష్ణదేవరాయలు సాహితీ వేదిక భువన విజయం ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. బుధవారం ఎస్వీ సంగీత కళాశాల ఆవరణలోని వేదికపై తిరుపతికి చెందిన పలువురు ప్రముఖ సాహితీ వేత్తలు భువన విజయం రూపకాన్ని ప్రదర్శించారు. అనంతరం ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపల్ ఉమా ముద్దుబాల, పూర్వ ప్రిన్సిపల్ తిరుపతి సుధాకర్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సత్కార సభలో తోట వెంకటేశ్వర్లు, జయరాంప్రసాద్ పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం



రాజారెడ్డికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

తిరుపతి క్రైమ్: పదవీ విరమణ పొందిన హోంగార్డు రాజారెడ్డిని ఘనంగా సన్మానించి రూ.5,00,000 చెక్కును ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ అందజేశారు. జిల్లా హోంగార్డులు రాజారెడ్డికి ఒకరోజు జీతాన్ని విరాళంగా ఇచ్చి తమ ఐక్యత చాటుకున్నారు. తిరుపతి జిల్లా హోంగార్డు కార్యాలయంలో పనిచేస్తూ ఈ నెల 1వ తేదీన ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు రాజారెడ్డిని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి విశేష సేవలకు కానుకగా జిల్లా హోంగార్డులందరూ తమ ఒక్కరోజు వేతనాన్ని ఇచ్చారు. ఈ మొత్తం రూ.5 లక్షల రూపాయలను అందించారు. సంబంధిత చెక్కును జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ పదవీ విరమణ పొందిన హోంగార్డు రాజారెడ్డికి అందజేశారు. అదనపు ఎస్పీ(పరిపాలన) వెంకట్రావు, ఎస్‌బీ డీఎస్పీ భాస్కర్‌రెడ్డి, డీఎస్పీ చిరంజీవి, ఆర్‌ఐ పోతురాజు, ఇన్‌చార్జి రమణయ్య పాల్గొన్నారు.

హనుమంతుడిపై శ్రీరాముని తేజసం





హనుమంత వాహనపై శ్రీకోదండరామస్వామి, గజవాహనంపై ఊరేగుతున్న శ్రీకోదండరామయ్య

తిరుపతి కల్చరల్: శ్రీకోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై కొలువై తేజోవిలాసంతో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు నడుస్తుండగా, భజన బృందాల భక్తి సంకీర్తనల నడుమ కోలాటం, భజనలతో సాగుతుండగా స్వామివారి వాహన సేవ కోలాహలంగా సాగింది. అడుగడుగునా భక్తులకు కర్పూర నీరాజనాలు పలికారు. వాహన సేవ అనంతరం ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనాలతో అభిషేకం చేశారు. తర్వాత రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు స్వామివారి గజవాహన సేవ వేడుకగా నిర్వహించారు. గజవాహనాన్ని అధిరోహించిన రాములవారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏడో రోజైన గురువారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహన సేవలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



స్వామివారి వాహన సేవలో భక్తి సంకీర్తనలతో కోలాటం ప్రదర్శన



1వ డివిజన్‌లో ప్రజల ఇళ్ల వద్ద కూర్చుని జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, కేతం రామారావు, విజయ రాయల్ తదితరులు

బీజేపీ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత



మాట్లాడుతున్న చింతా మోహన్

తిరుపతి కల్చరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని, ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లకే పరిమితం కానుందని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ స్పష్టం చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వారం రోజులుగా ఉత్తర భారతదేశంలోని ఆరు రాష్ట్రాల్లో తిరిగానని, ప్రజల్లో బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కనిపిస్తోందని తెలిపారు. బీజేపీకి వ్యతిరేకం కావడంతో తప్పుడు కేసులతో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను జైలుకు పంపిందని పేర్కొన్నారు. బీజేపీకి వినాశకాలం దాపురించిందన్నారు.

క్లుప్తంగా

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

రామచంద్రాపురం: ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ ఉషారాణి అన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రామాపురం, బ్రాహ్మణకాల్వ, సొరకాయలపాలెం ఏఏడబ్ల్యూ, సిద్ధేశ్వర ఎస్టీకాలనీలో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నైతిక బాధ్యతగా ఓటు వేయాలని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉందన్నారు. ఆర్ఐ కృష్ణమ్మ, వీఆర్ఓలు సతీష్, ప్రసాద్, సొరకాయలపాలెం సచివాలయ సిబ్బంది, వీఆర్‌ఏ వెంకటేష్, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం



రాజారెడ్డికి చెక్కును అందజేస్తున్న ఎస్పీ

తిరుపతి క్రైమ్: పదవీ విరమణ పొందిన హోంగార్డు రాజారెడ్డిని ఘనంగా సన్మానించి రూ.5,00,000 చెక్కును ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ అందజేశారు. జిల్లా హోంగార్డులు రాజారెడ్డికి ఒకరోజు జీతాన్ని విరాళంగా ఇచ్చి తమ ఐక్యత చాటుకున్నారు. తిరుపతి జిల్లా హోంగార్డు కార్యాలయంలో పనిచేస్తూ ఈ నెల 1వ తేదీన ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు రాజారెడ్డిని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి విశేష సేవలకు కానుకగా జిల్లా హోంగార్డులందరూ తమ ఒక్కరోజు వేతనాన్ని ఇచ్చి, రూ.5 లక్షల రూపాయలను అందించారు. సంబంధిత చెక్కును జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ పదవీ విరమణ పొందిన హోంగార్డు రాజారెడ్డికి అందజేశారు. అదనపు ఎస్పీ(పరిపాలన) వెంకట్రావు, ఎస్‌బీ డీఎస్పీ భాస్కర్‌రెడ్డి, హోంగార్డ్స్ డీఎస్పీ చిరంజీవి, ఆర్ఐ పోతురాజు, హోంగార్డ్స్ ఇన్‌చార్జి రమణయ్య పాల్గొన్నారు.

14 మందికి జరిమానా

తిరుపతి లీగల్: మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడుపుతున్న 14 మందికి రూ.1.40 లక్షలు జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ బుధవారం తీర్పు చెప్పారు. మద్యం తాగి తిరుపతిలో వాహనాలను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి 14 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నగరంలో ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ ఎక్కువ జరుగుతోందని దీనికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ రమణకుమార్ మీడియాకు తెలిపారు.

బస్సుల కండిషన్‌కు ప్రాధాన్యం

తిరుపతి అర్బన్: బస్సుల కండిషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని తమ చాంబర్‌లో బుధవారం గ్యారేజ్ ఇన్‌చార్జిలు, స్టోర్స్ సూపర్‌వైజర్లు, డిపో క్లర్కులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సర్వీస్ కండిషన్ సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సులు ఉండేలా మెకానిక్స్ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అవసరం అయిన మేరకు విడి భాగాలను అందించడానికి స్టోర్స్ సూపర్‌వైజర్లు సిద్ధంగా ఉండాలని చెప్పారు. మరోవైపు ఇంధనం పొదుపు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన వివరించారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికల వెల్లువ

- పాకాల మండలంలో టీడీపీకి భారీ షాక్
- ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో చేరిక
- వైఎస్సార్ సీపీ నీడకు పెద్దరామాపురం వాసులు



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన పాకాల మండలం పెద్దరామాపురంవాసులతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం వైఎస్సార్ సీపీలో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికల వెల్లువ కొనసాగుతోంది. పాకాల మండలంలో టీడీపీకి కోలుకోలేని విధంగా భారీ షాక్ తగిలింది. పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీ యనమలవారిపల్లికి చెందిన 14 కుటుంబాలవారు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నారు. వీరిలో టీడీపీ మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అశోక్, జనసేన మండల వైస్ ప్రెసిడెంట్ నరేష్ తదితరులు ఉన్నారు. బుధవారం సాయంత్రం తుమ్మలగుంటలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో వారికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రగిరి నియోజకవర్గంలో నాలుగు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధిని నాలుగున్నర సంవత్సరాల కాలంలో చేసి చూపామన్నారు. అంతే కాకుండా సంక్షేమం ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేశామన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యమిచ్చామన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవా తత్పరతకు చంద్రగిరి ప్రజలు తప్పక వైఎస్సార్ సీపీకి ఘన విజయం చేకూరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన 14 కుటుంబాలు కూడా ప్రజా సంక్షేమం కోసం పరితపించే పార్టీ, నాయకుడి ఆధ్వర్యంలో పనిచేసేందుకు సంకల్పించామని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో ఉమ్మడి కూటమికి చెందిన టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు మునిరాజ, అనిల్, భాస్కర్, వెంకట ముని, నవీన్, నరేష్, వంశీ, రఘునాథం, సిద్ధయ్య, బాలకృష్ణ, ముత్తయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మునీశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మునీర్, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, సర్పంచ్ బాబురెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ శివ, పంచాయతీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి నుంచి...

చంద్రగిరి మండలం కొత్తపేటకు చెందిన ఉగ్రారం శంకర్‌రెడ్డి, బాలారెడ్డితో పాటు పలువురు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరారు. బుధవారం తుమ్మలగుంట నివాసం వద్ద ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బాధ్యతగా కృషి చేస్తామని తెలిపారు. అన్ని విధాలా అండగా ఉంటామని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్ రవి, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోనే కొనసాగుతాం..

'వైఎస్సార్ సీపీ అంటే ఎనలేని అభిమానం.. సీఎం జగన్‌మోహన్ రెడ్డి వీరాభిమానులం.. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోసం ఏమైనా చేస్తాం' అని తిరుపతి అర్బన్ మండలం రణధీర్‌పురం పంచాయతీకి చెందిన వార్డు మెంబర్ వర్లా బాషా, అమ్ములు, జ్యోతి, శేఖర్ అన్నారు. ఎటువంటి మాయ మాటలకు మోసపోమని స్పష్టం చేశారు. బుధవారం తుమ్మలగుంట నివాసం వద్ద ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో కండువాలతో జై జగన్, జై చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జై మోహిత్‌రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అఖండ మెజారిటీ తథ్యమని స్పష్టం చేశారు. తుంటి సుధాయాదవ్, ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, ఆదమ్, నాగరాజు, ఢిల్లీప్రసాద్, మురగయ్య, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.





చంద్రగిరి నుంచి.., రణధీర్‌పురంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి

అవిలాలలో అపూర్వ ఆదరణ



అవిలాల పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: అవిలాల పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి అవిలాల పంచాయతీలో అపూర్వ ఆదరణ లభించింది. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె గడప గడపకు వెళ్లి రానున్న ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లెలో జరిగిన అభివృద్ధి పనులను యథావిధిగా కొనసాగించేందుకు మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేని చేయాలని కోరారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి గడపలో ఎన్నికల ప్రచార కరపత్రాలను అందించారు. గుమ్మం ముందుకు వచ్చిన ఆమెకు హారతి పట్టి సాదరంగా స్వాగతం పలికిన మహిళలు తప్పకుండా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అవిలాల లోకనాథరెడ్డి, సర్పంచ్ సీవీ రమణ, ఎంపీపీ వేముల యశోద, జెడ్పీటీసీ రత్నమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరంజక పాలనకే పట్టం కడదాం

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపుతో చంద్రగిరి మరింత అభివృద్ధి
- మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి మంజుల



చెవిరెడ్డి మంజులను గజమాలతో సత్కరిస్తున్న చిన్నరామాపురం పంచాయతీ ప్రజలు

చంద్రగిరి: జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన జనరంజకంగా కొనసాగిందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి పట్టం కట్టేదానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నట్లు చెవిరెడ్డి మంజుల తెలిపారు. మండల పరిధిలోని చిన్నరామాపురం పంచాయతీలో సర్పంచ్ రాగిణి సాగర్ ఆధ్వర్యంలో బుధవారం మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు ఆమెకు స్వాగతం పలుకుతూ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం గజమాలతో చెవిరెడ్డి మంజులను ఘనంగా సత్కరించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రజల కష్టాలు తెలుసుకుని ప్రత్యక్షంగా ఆదుకునే ఎమ్మెల్యే చెవిరెడ్డి బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించుకుంటామంటూ ప్రజలు హామీ ఇచ్చారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే కుటుంబం చేసిన సాయం మర్చిపోలేమన్నారు. విపత్కర సమయంలో తమ కుటుంబాలకు అండగా నిలిచి ఆరోగ్యంగా ఉండాలని కూరగాయలు, కోడిగుడ్లు, మందులు, ఆనందయ్య మందు ఇలా అన్ని విధాలుగా చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అండగా నిలిచారన్నారు. ఏ రాజకీయ నాయకుడు పల్లెల వైపు చూడకపోయినా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మా పెద్ద కొడుకుగా బాధ్యతలు నిర్వర్తించారని పెద్దలు తెలిపారు. తామంతా ఫ్యాను గుర్తుకే ఓటేస్తామంటూ ముక్తకంఠంతో పలికారు.

మోహిత్ రెడ్డి గెలుపు చంద్రగిరికి అవసరం

సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకోవడం చంద్రగిరికి ఎంతో అవసరమని మంజుల తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనాతోనే సరిపోయిందని, మూడేళ్ల పాలనలో ఎప్పుడూ చూడని అభివృద్ధిని చేసి చూపించారన్నారు. ప్రతి గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలన్నింటిని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి రూ.980 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టారన్నారు. ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం ద్వారా యువత రాజకీయాల్లో అడుగులు వేయడానికి పునాది అవుతుందన్నారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో మోహిత్‌ను గెలిపించుకుందామని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటరత్నం డివిజన్ అధ్యక్షులు భోస్ చంద్రారెడ్డి, పసల నాగరాజు, ఎంపిటిసి రాజయ్య, నాయకులు కొత్తపాటి మదన్, శ్రీనివాసులురెడ్డి, శ్రీధర్, శ్రీకాంత్, సురేష్, కృష్ణయ్య, రాజశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజీవ్ కుమార్, రెడ్డి ప్రసాద్, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో తుడా చైర్మన్



ప్రార్థనలో పాల్గొన్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: పలు మసీదుల్లో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 17 మసీదుల్లో ఏర్పాట్లు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మసీదుల్లో మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందుకు విచ్చేసిన మోహిత్‌రెడ్డిని స్థానిక నాయకులు, మత పెద్దలు సాదరంగా ఆహ్వానిస్తూ మనస్ఫూర్తిగా ఆలింగనం చేసుకుని స్వాగతించారు. ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి ప్రత్యేక సబ్‌ప్లాన్‌ను అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రంలో రెండో భాష హోదాను ఉర్దూకు కల్పించిన ఘనత కూడా సీఎంకే దక్కుతుందని, రాజకీయంగా పలు సంక్షేమాలు అందించి ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. తలపై టోపీని ధరించి నిత్యం చిరునవ్వుతో చిన్నారులను, మత గురువులను పలకరిస్తూ అందరి చూపు తనవైపు తిప్పుకుని అందరితో మమేకమై ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను మరొక్కసారి సీఎంగా గెలిపించాలని సూచించారు. చంద్రగిరి నుంచి తన విజయాన్ని మొదటి కానుకగా అందజేస్తానని తెలిపారు. ముస్లింలు ఎమ్మెల్యే మోహిత్‌రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. మొత్తం 7500 మంది ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతుల మీదుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నిజామ్, సయ్యద్‌బాషా, నానేఖాన్, ఇబ్రహీం, సాబ్‌జాన్, మహమ్మద్ ఇర్ఫాన్, హకీం, చాంద్రుద్, షాజహాన్ నాగూర్‌బాషా, రహీమ్ బాయ్, మునీర్, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మునీశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, డివిజన్ అధ్యక్షుడు కపిలేశ్వర్ రెడ్డి, భాస్కర్‌నాయుడు, గుండ్లూరి సురేష్, పవన్‌కుమార్, ప్రకాష్‌రెడ్డి, రమేష్, లోకనాథంరెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.





ఇఫ్తార్ విందువడ్డిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ముస్లింలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

అభివృద్ధిని ఆదరించండి

- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి
- మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి



ప్రచారంలో పాల్గొన్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

పాకాల: రాష్ట్ర ప్రజలకు జగనన్న ప్రభుత్వం చేసిన మేలు, నియోజకవర్గంలో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి మరువలేనిదని చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గాదంకి పంచాయతీలో బత్తినవారిపల్లి, నల్లరాళ్ల దళితవాడ, గుంతగాదంకి, దళితవాడ, గుడివారిపల్లి, ఇరుగురంగయ్యగారిపల్లి, ఎస్సీ కాలనీ, గాదంకిలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు గజమాలలు వేసి, శాలువాలు కప్పి ధ్యానేష్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. రెట్టించిన ఉత్సాహంగా ప్రతీ గడపకు తిరిగి చిన్నాపెద్దా అంటూ తేడా లేకుండా ధ్యానేష్‌రెడ్డి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేసిందని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని గుర్తు చేశారు. అలాగే చంద్రగిరి నియోజవర్గంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, కళ్లకు కట్టినట్లు స్పష్టంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సొంత నిధులతో పండగలకు కానుకలు, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందించారని, నియోజకవర్గంలో జరిగే పెళ్లిళ్లకు పెళ్లి కానుకలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మెడికల్ క్యాంపులు నిర్వహించి 36 రకాల వైద్య పరీక్షలు చేయించారని, పలు రకాల వ్యాధుల బారిన పడిన వారికి ఇంటి వద్దకే వైద్యం అందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. తుడా చైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కోట్ల రూపాయలతో పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బోర్లుకు నిధులను కేటాయించి సమస్యలను పరిష్కరించారని తెలిపారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించారని కొనియాడారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని, మరింత అభివృద్ధి చేసేందుకు ఆయనకు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, ఎంపీటీసీ శ్యామల, సర్పంచ్ సీతమ్మ, నాగభూషణం, ఈశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య, సోమశేఖర్‌రెడ్డి, గిరిధర్, కళావతి, రుకేష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, చొక్కలింగం, నంగా లవంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నితిన్ రెడ్డి, కార్తిక్, రామచంద్ర, లోకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూ–ముస్లిం ఐక్యత వెల్లివిరుస్తోంది



మట్టా మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న ముస్లింలు

చంద్రగిరి: నియోజకవర్గంలోని ముస్లింలు, హిందువులు కలసిమెలసి కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుడు మట్టా మధుసూదన్‌రెడ్డి అన్నారు. రంజాన్ ఉపవాసదీక్షలు విరమణ సందర్భంగా మండల పరిధిలోని అగరాల పంచాయతీలోని బండకాడపల్లి, అగరాల దర్గాలలో సర్పంచ్ అగరాల భాస్కర్‌రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు దేవారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మట్టా మధుసూదన్‌రెడ్డితోపాటు ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ముస్లింలను ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం ముస్లింలతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముస్లిం మైనారిటీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తూ వారికి సముచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముస్లింలకు తగిన గుర్తింపు తీసుకొచ్చారన్నారు. రాజకీయ రంగంలోనూ ముస్లింలకు అవకాశాలు కల్పిస్తూ, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందించడం సంతోషదాయకమన్నారు. ప్రజలకు మంచి చేయాలనే తపనతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికు ముస్లింలు అండగా నిలిచి, ఆదరించాలని ఆయన కోరారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కృషితో రెడ్డివారిపల్లిలో పెద్ద ఎత్తున షాదీమహల్‌ను కూడా నిర్మించేందుకు నిధులు విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అనంతరం వారిని ముస్లింలు ఘనంగా సత్కరించారు. షేక్ ఖాదర్ బాషా, మహ్మద్ రఫీ, పఠాన్ రహీం, మహ్మద్ షాహీర్, ఉస్మాన్, పఠాన్ అక్బర్, బషీర్, చిన్న మస్తాన్, లాలూ, మైక్ రఫీ, నాగేశ్వర రావు, మునిరాజా రెడ్డి, పొదిలి సోమశేఖర్, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీలోకి జనసేన సీనియర్ నేత



జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వెంకటయ్యకు కండువా వేసి ఆహ్వానిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: అవిలాల పంచాయతీకి చెందిన జనసేన సీనియర్ నాయకుడు వెంకటయ్య వైఎస్సార్ సీపీలో చేరారు. బుధవారం సాయంత్రం ఎమెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అవిలాలలో వెంకటయ్యకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మోహిత్‌రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు సైనికుల్లా పని చేస్తామని వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అవిలాల లోకనాథరెడ్డి, సర్పంచ్ సీవీ రమణ, నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భువన విజయం



భువన విజయం నాటక ప్రదర్శనలో ఓ సన్నివేశం

తిరుపతి కల్చరల్: ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, విశ్వశ్రీ సాహిత్య సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీకృష్ణదేవరాయలు సాహితీ వేదిక భువన విజయం ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. బుధవారం ఎస్వీ సంగీత కళాశాల ఆవరణలోని వేదికపై తిరుపతికి చెందిన పలువురు ప్రముఖ సాహితీ వేత్తలు భువన విజయం రూపకాన్ని ప్రదర్శించారు. అనంతరం ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపల్ ఉమా ముద్దుబాల, పూర్వ ప్రిన్సిపల్ తిరుపతి సుధాకర్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సత్కార సభలో తోట వెంకటేశ్వర్లు, జయరాంప్రసాద్ పాల్గొన్నారు.